కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని బానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని, ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా గ్రామ సర్పంచ్, బండి కవిత నర్సింలు వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి ప్రారంభించారు. ఈ నెల 27వ తేదీ వరకు శిబిరం కొనసాగనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, హరి సత్యం వార్డ్ మెంబర్స్, కో ఆప్షన్ నెంబర్లు, మహిళా సంఘం అధ్యక్షురాలు వడ్ల కళ్యాణి, వైద్య ఆరోగ్య అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి అంగన్‌వాడీ కార్యకర్త, ఆశా వర్కర్లు, ఐకేపీ వీవోఏ, గ్రామ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయిని పండిస్తే చర్యలు తప్పవు


మాట్లాడుతున్న ఎక్సైజ్‌పోలీసులు

నవతెలంగాణ-రాజంపేట్

గంజాయిని పండిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ సీఐ పోతారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని షేర్ శంకర్ తండా, నడిమి తండా, ఎల్లాపూర్ తండా లాలో సోమవారం నాటు సారా, గంజా సోదాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎటువంటి సారా గాని గాంజ గాని లభించ లేదని తెలిపారు. అదే విధంగా సార, గంజా గూర్చి వాటిని వాడట వలన కలిగే అనారోగ్యాలపై వివరించారు. అనంతరం గుండారం, కొండాపూర్, కల్లు దుకాణాలను తనిఖీ చేసి కల్లు శాంపిల్స్ తీసి వాటిని కేమికల్ ల్యాబ్‌కు పంపారు. కార్యక్రమంలో సర్పంచులు, వినోద్ ,శంకర్ నాయక్, పార్వతి, ,కానిస్టేబుల్స్ జీవన్, సాగర్, శరత్ కుమార్ పాల్గొన్నారు.

హాత్ సే హాత్ కలిసేనా..?

- కామారెడ్డి కాంగ్రెస్‌లో లుకలుకలు
- షబ్బీర్ అలీపై మదన్ మోహన్‌ఫైర్
- ఆరు సార్లు ఓడారని విమర్శ

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



ఓవైపు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఆ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి యాత్ర చేపడుతుండగా... అందుకు విరుద్ధంగా కామారెడ్డిలో ప్రధాన నాయకులు ఒక్కరిపై ఒకరి విమర్శలు చేసుకుంటూ పార్టీని బజారుకిడుస్తున్నారు. జిల్లాలో రేవంత్‌రెడ్డి యాత్ర పూర్తి కాగానే నాయకుల మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఎల్లారెడ్డి అభ్యర్థిని షబ్బీర్ అలీ ఎలా నిర్ణయిస్తారంటూ మదన్ మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా కామారెడ్డిలో ఏడుసార్లు పోటీ చేసే ఆరుసార్లు ఓడిపోయారని విమర్శలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కామారెడ్డిలోని కాంగ్రెస్ పార్టీకి కొంత పట్టుంది. ముఖ్యంగా ఎల్లారెడ్డిలో మదన్మోహన్, వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ఇరువురికి బలమైన కేడర్‌తో ఉన్నారు. ప్రస్తుతం ఇదే పార్టీకి ఇబ్బందిగా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా అవకాశం వచ్చిన ప్రతిసారి బహిరంగంగానే ఇరువురు విమర్శలు ఆరోపణలు చేసుకున్నారు. అయితే గతంలో అదంతా ఒక ఎల్లారెడ్డి నియోజకవర్గానికి పరిమితం అవ్వగా తాజాగా జిల్లా అంతటిని చుట్టుముడుతుంది. కామారెడ్డి నుండి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడుతున్న షబ్బీర్ అలీకి మదన్మోహన్‌కు అగాధం ఏర్పడింది. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి అసెంబ్లీ అభ్యర్థిని ఖరారు చేసే అంశంలో షబ్బీర్ అలీ జోక్యం చేసుకోవడంపై మదన్ మోహన్ తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. దీంతో ఏకంగా ప్రెస్‌మీట్ పెట్టి మరి షబ్బీర్ అలీ పై విమర్శలు గుప్పించడం గమనార్హం. 'కామారెడ్డి నియోజకవర్గం నుండి 7 సార్లు పోటీ చేస్తే 6 సార్లు ఓడిపోయిన చరిత్ర షబ్బీర్ అలీదని అన్నారు. పైగా సొంత కొడుకునే గెలిపించుకోలేని షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఈ అంశం హాట్ టాపిగ్‌గా మారింది.

కామారెడ్డి కాంగ్రెస్‌లో మొదటి నుంచి ఆధిపత్య పోరు ఉంది. కామారెడ్డి పట్టణంపై పట్టుకు మొదటి నుంచి షబ్బీర్ అలీ, మదన్‌మోహన్ ప్రయత్నిస్తున్నారు. వడ్డెపల్లి సుభాష్‌రెడ్డిని ఎల్లారెడ్డి నుంచి పోటీకి దించి మదన్‌మోహన్‌కు చెక్ పెట్టేందుకు షబ్బీర్ అలీ ఇతర నాయకులు ప్రయత్నిస్తుండగా.. కామారెడ్డి నుంచి అజారుద్దీన్‌ను బరిలోకి దించి షబ్బీర్ అలీకి చెక్ పెట్టాలని మదన్‌మోహన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపణలున్నాయి. అందువల్లే గతంలో జరిగిన బహిరంగ సభలో అజారుద్దీన్ తన మనసులోని మాట బయటకు చెప్పారు. ఈ సారి ఎన్నికల్లో కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. ఈ ప్రకటన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు మరింత తీవ్రతరం అయ్యింది. అందువల్లే మదన్‌మోహన్ కామారెడ్డి పట్టణంలో ఉద్యోగ మేళా నిర్వహించినా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. పైగా మదన్‌మోహన్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏకంగా సస్పెండ్ చేశారు. అది అప్పట్లో పెద్ద సంచలనం అయ్యింది. అయితే రాష్ట్ర నాయకుడిని సస్పెండ్ చేసే అధికారం జిల్లా నాయకుడికి లేదని దాన్ని రద్దు చేశారు. ఇక ఇటు ఎల్లారెడ్డిలోనూ సుభాష్‌రెడ్డి, మదన్‌మోహన్ వర్గీయులు పలుమార్లు ఘర్షణపడ్డారు. బహిరంగంగా ఆరోపణలు, విమర్శలు చేసుకున్నారు. ఈ విధంగా కామారెడ్డిలో ఇతర పార్టీల కన్నా అంతర్గత పోరుతోనే సతమతమవుతోంది.

బాన్సువాడకు ముగ్గురు ఎమ్మెల్యేలు

- దోచుకోవడం.. దాచుకోవడంలో సిద్ధహస్తులు
- రైతుల పక్షపాతి కాదు.. వారిపై మేకపోతు గాంభీర్యమే
- పంట నష్టపరిహారం చెల్లించాలని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి డిమాండ్

నవతెలంగాణ-కోటగిరి


నష్టపోయిన రైతుతో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

బాన్సువాడ నియోజకవర్గంలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారని ఎవరికి వారే యమునా తీరే లాగా పరిపాలిస్తున్నారని, ప్రజలకు పక్కదోవ పట్టిస్తున్నారని రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని టీపీసీసీ ప్రెసిడెంట రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశాడు. ఇప్పటికైనా కళ్ల తెరిచి నియోజకవర్గ అభివద్ధికి పాటుపడాలని, శనగ కొనుగోలులో కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కోటగిరి మండలంలోని మారుమూల గ్రామమైన సుంకిని గ్రామ శివారులో నష్టపోయిన మొక్కజొన్న పంటను సోమవారం పరిశీలించారు. గత డిసెంబర్‌లో నష్టపోయిన పంటలకు ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని అన్నారు. వర్షాలతో నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షపాతి అని చెప్పుకునే పోచారం శ్రీనివాస్ రెడ్డి రైతుల పట్ల మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని.. ఇప్పటికైనా రాష్ట్రంలో అకాల వర్షాలతో నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దోచుకో దాచుకో అనే సిద్ధాంతంతో బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం, పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయులు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇసుక, మైనింగ్ వ్యవహారంలో జోక్యం చేసుకుంటూ యథేచ్ఛగా వారి మనుగడ కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ, కాసుల బాలరాజ్, మండల నాయకులు పవన్, శంకర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


ఆర్డీవోతో మాట్లాడుతున్న ప్రజలు

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ కేటాయించలేదని ఆందోళన వ్యక్తం చేస్తూ, నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలని కోరుతూ, ఆర్డిఓ శ్రీను గారిని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వివిధ వార్డు ప్రజలు కలసి వినతి పత్రం అందజేవారు. ఇటీవల చేపట్టిన సర్వేలో సరైన లబ్ధిదారులను గుర్తించలేదని, చాలామందికి ఇల్లు ఉన్న వారిని మళ్లీ డబల్ బెడ్రూంలో ఇల్లు వచ్చాయని, నిజమైన లబ్ధిదారులు ఏమీ లేని వారిని బిపిఎల్ కు కింద ఉన్నటువంటి వారికి డబల్ బెడ్ రూమ్ కేటాయింపులో అన్యాయం జరిగిందని అన్నారు. మళ్లీ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల రీ సర్వే చేయించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, మాజీ జెడ్పిటిసి శామెల్, ప్రశాంత్ గౌడ్, గౌలపల్లి మల్లేష్, అనిల్ నాయక్, పిట్ల ప్రవీణ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలను ఆగం చేశారు

నవతెలంగాణ-బిచ్కుంద


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

టీఎస్పీఎస్సీ గ్రూప్ వన్ పేపర్ లీకేజీ పై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు జుక్కల్ నియోజకవర్గం స్థాయి నిరసన దీక్ష బిచ్కుంద మండల కేంద్రంలో నిర్వహించారు. బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణ తార మాట్లాడుతూ తెలంగాణ నిరుద్యోగ యువత నోట్లో మట్టికొట్టి తన ఇంటికే ఐదు ఉద్యోగాలు ఇచ్చుకున్న కేసీఆర్ ఇప్పుడు బీఆర్ఎస్ నేతల పుత్రరత్నాలకు, బంధువులకు ప్రభుత్వ కొలువులు ఇప్పించే కుట్ర చేశారు. ప్రభుత్వ నియామకాల్లో అక్రమాలకు పాల్పడి 30 లక్షల మంది యువతీ, యువకుల జీవితాలను ఆగం చేశారని ఆరోపించారు. లక్షలాది మంది నిరుద్యోగులను వంచించిన కేసీఆర్ ప్రభుత్వం 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జుక్కల్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్ పంతులు, బిచ్కుంద మండల అధ్యక్షులు కిష్టారెడ్డి తదితర మండలాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ సభకు తరలిన విద్యుత్ ఉద్యోగులు


నినాదాలు చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

నవతెలంగాణ-గాంధారి

పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, వేతన సవరణ, ఈపీఎఫ్ టూ జీపీఎఫ్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎస్పీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ ఉద్యోగులు వరంగల్‌కు తరలివెళ్లారు. మండల కేంద్రం నుంచి విద్యుత్ ఉద్యోగులు సోమవారం తరలివెళ్లారు. గత సంవత్సర కాలంగా పీఆర్సీ ఇవ్వాల్సి ఉండగా.. నేటికీ ఇటు యాజమాన్యం కానీ అటు రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించడం లేదని మండిపడ్డారు. ఇకనైనా స్పందించకుంటే ఈ నెల 24న హైదరాబాద్‌లోని విద్యుత్‌సౌధను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇప్పటికీ చాలీచాలని జీతాలతో విద్యుత్ కార్మికులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. రోజుకొకరు పిట్టల్లా రాలిపోతున్నారని, చావుతో పోరాటం చేస్తున్నా యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 327 నాయకులు సంపత్‌రెడ్డి, మెహర్ బాబా, పిరజి, లక్ష్మినర్సయ్య, తిరుపతి గౌడ్, నయీం, తదితరులు తరలివెళ్లారు.

నర్సరీల రక్షణకు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-పిట్లం

నర్సరీల రక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని చిన్నకొడప్‌గల్ నర్సరీని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పంచాయతీలలో ఏర్పాటుచేసిన నర్సరీల అభివృద్ధికి గాను బెడ్ల మార్చిడి, పిచ్చి మొక్కల తొలగింపు, నీటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యటనలో భాగంగా మొక్కల ఎదుగుదలకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ శివ కుమార్ , పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

అలాట్‌మెంట్ రాక.. నిలిచిన కాంట

- మూడు రోజులుగా నిలిచిన శనగపంట తూకం
- ఆందోళనలో అన్నదాలు.. పట్టని సొసైటీ అధికారులు

నవతెలంగాణ-జుక్కల్


శనగ పంట రాశులపై సేదదీరుతున్న రైతులు..


కొనుగోలు కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

అలాట్‌మెంట్ రాక శనగ పంట తూకం నిలిచిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నా.. సొసైటీ పాలకవర్గం, అధికారులు పట్టించుకోవడం లేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు అకాల వర్షం ముప్పతిప్పలు పెడుతుంటే ఇంకో వైపు తూకం వేయక వారం రోజులుగా సతాయిస్తున్నారని రైతులు వాపోతున్నారు.

జుక్కల్ మండలంలోని నాగల్‌గావ్, చిన్నఎడ్గి, బిజ్జల్‌వాడి గ్రామాలకు చెందిన వందాలాది మంది రైతులు జుక్కల్ దోస్‌పల్లి రోడ్డువద్ద ఉన్న మార్కెట్ కమిటీ గోదాము కొనుగోలు కేంద్రం రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నారు. ఎండ, వాన చలికి తట్టుకొంటు.. శనగ పంట కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారు. పై గ్రామాల రైతుల శనగ పంటను 13వ తేదీన కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో వారం రోజులుగా పంటతో పాటు ఎదురుచూపులు తప్పడం లేదు. తీరా కోనుగోలు నిలిపి వేయడంతో గ్రామాల రైతులు సర్పంచులకు సమస్యలను విన్నవించారు. వారు సోసైటి కొనుగోలు అధికారులకు ఆయాగ్రామాల ప్రజాప్రతి నిధులు ఫోన్ ద్వారా సంప్రదించాలని ప్రయత్నిస్తే పొంతన లేని సమాదానాలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గన్నీ బ్యాగులు లేవని ఓ సారి, టార్గెట్ పూర్తయిందని మరోసారి, ఉన్న శనిగలకు ప్రభుత్వం అందనంగా కొనుగోలు చేసేందుకు అనుమతిస్తే తప్పా.. కొనలేమని ఖరాఖండిగా అధికారులు వివిధ కారణాలు వెలిబుచ్చుతున్నారు. నాగల్‌గావ్ సర్పంచ్ కపిల్ పటేల్ కోనుగోలు కేంద్రం వద్ద పరీశీలించి, అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదిస్తే సమాదానాలు చెప్పకుండా దాటవేస్తున్నారని తెలిపారు.

పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట పశుమిత్రుల ధర్నా


మాట్లాడుతున్న నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పశుమిత్రలకు వేతనాలు చెల్లించకుండా వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని, వారికి కనీస వేతనం ప్రభుత్వం నిర్ణయించి ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హను మంతుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషించే పాడి పరిశ్రమ సంబంధించి గత ఎనిమిది సంవత్సరాలుగా పశువులకు వివిధ రకాల వ్యాధుల బారిన పడినప్పుడు పశుసంవర్ధక శాఖ కు పశుపోషకులకు మధ్య వారధిగా ఉంటూ పశువులకు వివిధ రకాల వైద్య సేవలు అందిస్తున్న పశుమిత్రులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం సరైనది కాదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 2500 మంది గత ఎనిమిది సంవత్సరాల నుండి వెట్టిచాకిరి చేస్తున్నారని వీరంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారేనని ముఖ్యంగా వీళ్లంతా మహిళలని అయినప్పటికీ ప్రభుత్వం కనీసం కార్మికులుగా గుర్తించి వేతనం ఇవ్వాలనే సోయి లేకపోవడం దారుణమని అన్నారు. పశుమిత్రులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పసుమిత్రులకు యూనిఫామ్ లు ,గ్లౌజులు , మాస్కులు, కిట్ ఇవ్వాలని పని భద్రతా, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మౌనిక ,లక్ష్మి, శిరీష ,సుధా, మౌనిక, దీప, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం ఉన్నతాధికారులకు నివేదిస్తాం

- పలు చోట్ల పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

నవతెలంగాణ-గాంధారి/సదాశివనగర్


నేలకొరిగిన మొక్కజొన్నను పరిశీలిస్తున్న అధికారులు

ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలు చోట్ల పంటలకు నష్టం వాటిల్లినట్టు జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

గాంధారి మండల పరిధిలోని పెట్ సంగం, మాత్ సంగం గ్రామాలలో అకాల వర్షం, వడగండ్లతో నేలవాలిన మొక్కజొన్న పంటలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధారి మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో వర్షాల వలన కింద పడిన లేదా దెబ్బ తిన్న మొక్కజొన్న పంట ప్రాథమిక అంచనా వివరాలు మొత్తం మండల పరిధిలో 781 ఎకరాలలో ఉన్నట్లు గుర్తించినట్టు తెలిపారు. గ్రామాల వారీగా మాత్ సంగంలో 280 ఎకరాలలో, పెట్ సంగం లో 212 ఎకరాలలో వెంకటాపూర్, ముదోలీ గ్రామాలలో 90 ఎకరాలలో, గుర్జాల్, తిమ్మాపూర్, వండ్రికల్ గ్రామాలలో 102 ఎకరాలలో, గండివెట్, మేడిపల్లిలో 97 ఎకరాలలో మొక్క జొన్న పంట నెలకు వరిగినట్లు ప్రాథమిక అంచనా వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏఈఓ షోయబ్ అహ్మద్, పెట్ సంగం సర్పంచ్ కూచి సంగయ్య, ఉప రైతు బంధు సమన్వయకర్త కూచి గంగాధర్, మాతు సంగం రైతు బంధు సమన్వయకర్త పి లక్ష్మణ్ పాల్గొన్నారు.

సదాశివనగర్ : వడగండ్ల వర్షానికి నష్టపోయిన మండల కేంద్రంతో పాటు మర్కల్‌లోని పలువురి రైతుల పంటలను జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి పరిశీలించారు. నష్టం అంచనా వివరాలు రూపొందించిన ప్రభుత్వానికి నివేదిన అందజేయనున్నట్టు తెలిపారు. మొక్కజొన్న, వరి పంటలకు నష్టం వాటిల్లినట్టు తెలిపారు. ఆమె వెంట ఏవో ప్రజాపతి, ఏఈఓలు శ్రీనివాస్. కవిత తదితరులున్నారు.

దళితబంధుతో అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

కామారెడ్డి కలెక్టర్ జితేష్ వి పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండలం దళిత బందు పథకం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగ ఇప్పటికే అర్హులైన లబ్ధిదారులకు ఎంచుకున్న యూనిట్లను అందజేశారు అధికారులు. దీంతో గ్రామాల్లో దళిత బందు లబ్ధిదారులను క్షేత్ర స్థాయిలో జరిగిన అభివృద్ధిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దళితబంధు రివ్యూ సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతి లబ్ధిదారులకు యూనిట్ వల్ల వచ్చిన ఆదాయం, ఖర్చు వివరాలను సేకరించాలని సూచించారు. దళితబంధుకు ముందు చేసే పని, ఇప్పుడు యూనిట్ వల్ల కలిగే ప్రయోజనం పూర్తి వివరాలను అడిగి తెలుసుకోవాలని అన్నారు. సేకరించిన సమాచారం రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేష్ దొత్రే, ఎస్ఈ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ఎంపీడీఓ నాగేశ్వర్, తహశీల్దార్ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

బోనాల్‌లో కుస్తీ పోటీలు


పోటీలో తలపడుతున్న మల్లయోధులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలంలోని బోనాల గ్రామంలో సోమవారం కుస్తీ పోటీలు నిర్వహించినట్టు గ్రామ సర్పంచ్ కాలాలి సుశీల సాయ గౌడ్ తెలిపారు. బోనాల గ్రామంలో ప్రభు స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించినట్టు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ప్రభు స్వామి ఆలయ సమీపంలో రెండు గంటల నుంచి ప్రారంభమైన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. టెంకాయ కుస్తీ నుండి మొదలుకొని వెండి కడియాల వరకు కుస్తీ పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదుతో పాటు వెండి కడియాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరంధాములు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నపత్రాల లీకేజీలో.. కేసీఆర్, కేటీఆర్‌లను విచారించాలి

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

వివరాలు మెయిన్‌లో..


మాట్లాడుతున్న రేవంత్‌ఎడ్డి

టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్న పత్రాల లీకేజ్‌లో ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్‌ను సీట్ అధికారులు విచారించాలని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా దుర్కీ గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.

నవతెలంగాణ
నిజామాబాద్
మంగళవారం 21 మార్చి 2023

బీడి ఖార్ఖానాను తరలించవద్దని వినతి

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పురాణిపేట్ గ్రామంలోని షాహీహిమత్‌లాల్ బీడి ఖార్ఖానాను తరలించవద్దని ఐఫ్‌టీయూ ఆధ్వర్యంలో సెంటర్ మేనేజర్ రజితకు వినతిపత్రం అందజేశారు. 15 సంవత్సరాల క్రితం బీడీ కార్మికులతో ఒప్పందం కుదుర్చుకుని సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పురాణిపేట్ గ్రామ మహిళలు బీడిలు చుడుతు జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఇప్పుడు ఈ సెంటర్‌ను డిచ్‌పల్లికి తరలిస్తున్నామని యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలతో ఎంతోమంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని అన్నారు. తరలింపును వెంటనే విరమించుకోవాలని నాయకులు రమేష్, రాజేశ్వర్‌లు కోరారు. లేకుంటే బీడీ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున దీక్షలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో టేకేదార్లు దాసరి దత్త్రాది, భూమేష్, కిష్టయ్య మహిళలు పాల్గొన్నారు

నీటి లీకేజీ...తంటాలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మున్సిపల్ వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యం వాహనదారునికి ఇబ్బందిగా మారింది. పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రికి సమీపంలో నీటి పైపు లీకేజీ కావడంతో దాని మరమ్మతుల కోసం తవ్విన మున్సిపల్ కార్మికులు అలాగే వదిలేశారు. అదే మార్గంలో వెళ్తున్న ఓ కారు నీటి లీకేజీ గుంతలో ఇరుక్కుపోయింది. దాంతో ఆ కారును వెలికితీయడానికి వాహనదారుడు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది తీరుపై వారు అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ సిబ్బంది స్పందించి గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్
- 64 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్‌లో ఉన్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, డీఆర్డీఓ చందర్, జెడ్పి సీఈఓ గోవింద్, నిజామాబాద్ ఆర్డీఓ రవిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను వెంటదివెంట పరిశీలిస్తూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడంతో పాటు అర్జీదారులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డైట్ కళాశాలలో జియో అటెండెన్స్ అమలు చేయాలి

నాగారం డైట్ కళాశాలలోని బోధన, బోధనేతర సిబ్బందికి జియో అటెండెన్స్ అమలు చేయాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నాగారం డైట్ కాలేజీలోని బోధన, బోధ నేతర సిబ్బంది సమయపాలన పాటించడంలేదని, వెంటనే జియో అటెండెన్స్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రతి స్కూలు, కాలేజీ వరకు జియో అటెండెన్స్ అమలు జరుగుతుందని, డైట్ కళాశాలలో జియో అటెండెన్స్ లేకపోవడంతో అక్రమాలకు పాల్పడుతున్నారని, రిటైర్డ్ ఉద్యోగులతో కాలేజీలో బోధన చెప్పించడం చాలా దారుణమని అన్నారు. వెంటనే డైట్ కాలేజీలో నోటిఫికేషన్ వేసి నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలని కోరారు. లేకుంటే ఆందోళన తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మహిపాల్, సలీం, సందీప్ లు పాల్గొన్నారు.

ఆవాసం కల్పించండి

తన నివాసాన్ని (ఇం.నెం.17-54/13) తనకు కల్పించండి అంటూ నెల్లిరాజు సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి తరలివచ్చి ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లిబాలమ్మ భర్తరాజయ్య ఎడపల్లి మండలంలోని సాటాపూర్‌గేట్‌లో నివాసం ఉండేవారని అన్నారు. గుడ్డిబ రెండేళ్ల క్రితం గాలులు, వర్షానికి కూలిపోయిందని, ఆస్థలాన్ని చింతల రాణి, భర్త రంగయ్య కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గుడిసె కూలిపోయినప్పుడు బాలమ్మ ఆధార్ కార్డు పోయిందని, రేషన్ బియ్యం, వృద్ధాప్య పెన్షన్ రావడం లేదుని అన్నారు. ఎడపల్లి బస్టాండ్‌లో సేదతీరుతుంటే ఆర్అండ్‌బీ అధికారులు బస్టాండ్‌నుండి వెళ్లిపోవాలని తెలిపారన్నారు. ఆమె స్థలంలో గుడిసె వేయడానికి సిద్ధం చేయగా గుడిసె సామాగ్రిని పంచాయతీ సిబ్బంది తీసుకువెళ్లారని ఆరోపించారు. కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకుని (బాలమ్మ) ఆమెకు న్యాయం చేయాలని కోరారు.

సంఘం భవన నిర్మాణం ఆపాలి

ఆర్మూర్ మండలం మాచర్ల గ్రామంలో మాదిగ సంఘం భవన నిర్మాణం ఆపాలంటూ గ్రామస్తులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి తరలివచ్చి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. సర్వే నెంబర్ 6,7,8 లో గల బావిలు అడుగు జాగలో జీపీ అనుమతి లేకుండా సంఘం భవన నిర్మాణవం చేపట్టగా యజమానులకు 2022 డిసెంబర్ 19న పంచాయతీ కార్యదర్శి నోటీసు ఇచ్చారన్నారు. అయినా 18న మళ్ళీ భవన నిర్మాణ పనులు ప్రారంభించారని, పనులను నిలిపివేయాలని కోరారు.



అడిషనల్ కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కంఠేశ్వర్:ఎంప్లాయిస్, జర్నలిస్ట్ హెల్త్ స్కీం పరిధిలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి నాలుగవంతస్తులో నున్న వెల్నెస్ సెంటర్ పెన్షనర్లకు వయోవృద్ధులకు అననుకూలంగా ఉందని, తక్షణమే దానిని అన్ని వసతులతో కూడిన భవనంలోకి మార్చాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ప్రతినిధి బృందం సోమవారం ప్రజావాణిలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేసింది. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్రావు జిల్లా నాయకులు ఈ వి ఎల్ నారాయణ ,ఎస్ ప్రసాదరావు, జార్జ్, ప్రసాద్ ఉన్నారు.

శెనగ రైతు సమస్య పరిష్కరించండి

పెద్ద మనసుతో శనగ రైతు సమస్యలు పరిష్కరించాలని హున్స రైతులు కలెక్టర్ కోరారు. కలెక్టరేట్ కార్యాలయానికి రైతులు తరలివచ్చి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ హున్స గ్రామానికి చెందిన రైతులు సహకార సంఘం పరిధిలో గత 15 రోజుల నుండి మార్క్ ఫీడ్ ద్వారా శనగ పంట కొనుగోలు చేస్తున్నారని అన్నారు.

ఇప్పటి వరకు దాదాపు 3వేల బస్తాల శనగ పంటను కొనుగోలు చేశారని తెలిపారు. వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి కొనుగోలును నిలిపివేశారని, తిరిగి వర్షాలు తగ్గిన తరువాత పూర్తి స్థాయిలో శెనగ పంటను కొనుగోలు చేస్తామని అధికారులు చెప్పారన్నారు. కొనుగోలు కేంద్రం లో ఉన్న శెనగ పంటను టార్పలిన్‌తో కప్పామన్నారు. మిగిలిపోయిన శెనగలను కొనుగోలు చేయాలని అధికారులను కోరగా జిల్లా కోట అయిపోయిందని కోనుగోలు చేయవద్దని సహకార సంఘం వారికి ఆదేశాలు ఇచ్చారని అన్నారు. కలెక్టర్ పెద్ద మనసుతో మిగిలి ఉన్న సుమారు 8000 శనగ బస్తాలను వెంటనే కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు.

తిరుమల నర్సింగ్ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

కంఠేశ్వర్:తిరుమల నర్సింగ్ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ర్యాగింగ్ భూతాన్ని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాలేజీలో ర్యాగింగ్ జరుగుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తిరులమ నర్సింగ్ కాలేజీ యాజమాన్యంపై ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ చిత్రమిశ్రకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. గత గురువారం తిరులమ నర్సింగ్ కాలేజీలో ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా జూనియర్ విద్యార్థులను, సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారని కాలేజీ యాజమాన్యానికి తెలిపినా చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగిందన్నారు. గతంలోనూ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించారని, యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన ఫలితం మాత్రం శూన్యం అని అన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి మహేష్ నగర నాయకులు మహేష్, దర్శన్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

రామచంద్రపల్లి గ్రామంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మాక్లూర్



రమేష్ మృతదేహం

మండలంలోని రామచంద్ర పల్లి గ్రామంలో నీటి హౌస్‌లో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై యాదగిరి గౌడ్ వివరాల ప్రకారం... నెల్లూరుకు చెందిన రమేష్(50) మేస్త్రిగా రామచంద్రపల్లిలో పనిచేస్తున్నాడు. మద్యం తాగిన ఆయన స్నానం చేస్తానని నీటి హౌస్‌కి వెళ్లి అందులోనే పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు పవన్ కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా కేంద్రం ఆసుపత్రికి తరలించామన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-బోధన్



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్

సాలూర మండలంలోని తగ్గెల్లి గ్రామ మంజీర నది నుంచి ఆదివారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ సిబ్బంది పట్టుకుని సాలూరా తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. పలు గ్రామాలకు చెందిన వారు మందర్న, హూన్సా, తగ్గేల్లి గ్రామాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండడంతో తహశీల్దార్ మమత రెవెన్యూ సిబ్బందితో కఠిన చర్యలు చేపడుతున్నారు. ఆకస్మికంగా ఇసుక తరలిస్తు పట్టుబడ్డ ట్రాక్టర్‌కు రెండువేల జరిమానా విధించి స్వాధీనం చేసుకున్న ఇసుకను పాఠశాలలో చేపడుతున్న పనులకు అప్పగించినట్లు తహశీల్దార్ తెలిపారు.

బార్ అసోసియేషన్‌లో నామినేషన్ల ప్రక్రియ

నవతెలంగాణ-ఆర్మూర్

బార్ అసోసియేషన్‌లో నామినేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. మొదటిరోజు నామినేషన్ వేసిన అభ్యర్థులు అధ్యక్షులుగా సరసం చిన్నారెడ్డి, ఉపాధ్యక్షులు సిరియాల జగన్, ప్రధాన కార్యదర్శి అయినారి అశోక్, సంయుక్త కార్యదర్శి జెడి మధుసూదన్, గ్రంథాలయ కార్యదర్శి వడ్నాల రాజేందర్, కోశాధికారులుగా అరుణ్ , కొండి పవన్ నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని ఎన్నికల అధికారులు విజయలక్ష్మి, గటడి ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణ నెహ్రు, రుయ్యాడి రాజేశ్వర్, మురళి, బెతూ జగదీష్, తదితరులు పాల్గొన్నారు

విద్యారంగానికి నిధులు కేటాయించాలని నిరసన

నవతెలంగాణ-బోధన్

బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధుల కేటాయించాలని కోరుతూ సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీచర్, ఈఓ పోస్టులను భర్తీచేయాలని, యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించి ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీకి ఈ బడ్జెట్ సమావేశంలో 500 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని అన్నారు. బోధన్‌లోగల ప్రభుత్వ జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ అభివృద్ధికి 50 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యుడు సుభోద్, నాయకులు నవీన్, కృష్ణ, కోటేశ్వరరావు, బోధన్ మండల నాయకులు ముత్తాలిప్, ఫైజ్ అలీ, అఖిల్, మహమ్మద్ ఫరాన్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ గ్రామీణ్-2పై శిక్షణ



శిక్షణనిస్తున్న అధికారి


నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని రైతు వేదికలో ఏర్గట్ల, మోర్తాడ్ మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపిఓలు, ఐకేపీలు, టెక్నికల్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛభారత్ గ్రామీణ్-2 అనే అంశంపై శిక్షణనిచ్చారు. ఇందులో భాగంగా గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధం, తడిచెత్త, పొడిచెత్త వేరుపరచడం, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత అనే అంశాలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు జక్కని మధుసూదన్, బొల్లి శంకర్, సర్పంచులు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిక్లీలో చోరీ

- 15 తులాల బంగారం చోరీ

నవతెలంగాణ-మాక్లూర్



చిక్లీ ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

మండలం చిక్లీ గ్రామాంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి 15 తులాల బంగారం, 30వేల నగదును దోచుకెళ్లడం జరిగింది. ఎస్ఐ యాదగిరిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... చిక్లీ గ్రామానికి చెందిన కొట్టాల లక్ష్మి ఇంటికీ తాళం వేసి గ్రామాంలోనే ఒకరి అంత్యక్రియలకోసం వెళ్లి సోమవారం ఉదయం ఇంటికి వచ్చేసరికి తాళాలు పగులకొట్టి ఉన్నాయి. బీరువాలోని బట్టలు, వస్తువులు చిందరవందరగా ఉన్నాయి. బీరువా లాకర్లో గల 15 తులాల బంగారం, 30 వేల నగదు లేకపోవడంతో బాధితురాలు బోరుమంది. ఇరుగువారు వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ యాదగిరి గౌడ్ క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ డాగ్ స్క్వాడ్ వారికి సమాచారం ఇచ్చారు. ముందుగా క్లూస్ టీం వారు వచ్చి వివరాలను సేకరించారు. పక్కనున్న పరిసరాలను పరిశీలించి ఇరుగుపొరుగు వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత డాగ్ స్క్వాడ్,ఫింగర్ ప్రింట్ భాగం వారు వచ్చి డాగ్ స్క్వాడ్ పరిశీలించింది. చుట్టుపక్కల, వెనకాల కల్లుబట్టి వరకు వెళ్లి మరల దోబీఘాట్, అంబేద్కర్ విగ్రహం చుట్టూ తిరిగి దొంగతనం జరిగిన ఇంటికి డాగ్ వచ్చింది. ఫింగర్ ప్రింట్ వారు ఫింగర్ నమూనాలను సేకరించారు. పక్కనున్న వారిని ఫింగర్ ప్రింట్ నమూనాలకు మాక్లూర్ పోలీస్ స్టేషన్ రావాలని చెప్పారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, త్వరలో దొంగలను పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

కొత్తపల్లి విండో అవకతవకలపై ఎంక్వయిరీ

నవతెలంగాణ-కోటగిరి

మండలకేంద్రంలోని కొత్తపల్లి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో అవకతవకలపై డీసీవో సింహాచలం ఎంక్వయిరీ చేశారు. ఈమేరకు సోమవారం పాలకవర్గం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. 2021-22 ఆడిట్ నివేదిక ప్రకారం 34 లక్షల రూపాయల అవకతవకలు జరిగాయని, ఈ విషయంలో పాలకవర్గం, సిబ్బందికి మధ్య వాదోపవాదాలు తారాస్థాయికి చేరుకోవడంతో సింహాచలం థర్డ్ మ్యాన్ కమిటీ కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చారని పేర్కొన్నారు. 172 యూరియా బస్తాలు లెక్క మాయమైందని, ఈ విషయంపై చైర్మన్ సునీల్‌కుమార్, పాలకవర్గంతో రెండుసార్లు నిజామాబాద్ వచ్చి కలిశారన్నారు. దీనిపై పూర్తి ఎంక్వయిరీ నిర్వహిస్తామని, అవినీతికి పాల్పడిన వారిని తొలగిస్తామని రికవరీ చేస్తామని పేర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న డైరెక్టర్లు, సిబ్బంది, గ్రామస్తుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో డి సి ఓ అక్కడ నుండి వెళ్లిపోయారు.

సందేహాలను నివృత్తి చేసుకోవాలి

ఎంఈఓ నాగనాథ్

నవతెలంగాణ-బోధన్



పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న ఎంఈవో


పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ పదవ తరగతి విద్యార్థులు పాఠ్యాంశాలలో ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఎంఈఓ నాగనాథ్ సూచించారు. సోమవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెసి) పాఠశాల వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులు ఇప్పటినుండి క్రమశిక్షణతో మెలిగి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు..

ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసి) లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. సినిమా, జానపద పాటలపై విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సోషల్ మీడియా ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ఎలా అవుతుందోహ ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులు చేసిన నాటిక అందర్నీ ఆలోచింప చేసింది. కార్యక్రమంలో ఐలవ్ మై శక్కర్ నగర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ప్రభావతి, హెచ్ ఎం రాజేశ్వర్ శర్మ,ఉపాధ్యాయులు ఈశ్వర్, నగేష్ బాబు, రాజేశ్వర్, పద్మావతి , మైత్రేయి, ఖైరాన్,రాచప్పా, సునీత్ కుమార్, శ్యామల, జావీద్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

పంటనష్టం జరగలేదు : ఏవో

నవతెలంగాణ-కోటగిరి



మాట్లాడుతున్న ఏవో శ్రీనివాసరావు

గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలో ఎటువంటి పంట నష్టం జరగలేదని ఏవో శ్రీనివాసరావు అన్నారు. ఎత్తొండ గ్రామానికి చెందిన రైతు కొల్లి ఆనంద్ కుమార్ నాలుగు ఎకరాలలో మొక్కజొన్న పంట వేశారని, ఒకటిన్నర ఎకరంలో వర్షానికి నేలవాలిందని, మొక్కజొన్న గింజ కట్టుకొని ఉందని అది నష్టం కింద రాదని పేర్కొన్నారు. రైతు కొల్లి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. అనుమతి లేకుండా పంట చూడటానికి వెళ్లి నష్టం జరిగినట్లు అపోహలు సృష్టించారన్నారు. వర్షానికి కొద్దిగా పంట నష్టం జరిగితే రాద్ధాంతం చేయడం తగదని పేర్కొన్నారు. మండల రైతు కన్వీనర్ కొల్లూరు కిషోర్ బాబు మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి చూడలేక కావాలని రేవంత్ రెడ్డి సుంకిని గ్రామంలో పంటపొలం పరిశీలించి గుమ్మడికాయ దొంగలాగా వ్యవహరించారని అన్నారు. నియోజకవర్గంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి వారి తనయులు గ్రామాలలో అభివృద్ధి పట్ల, రైతుల మంచి చెడుల పట్ల నిర్విరామంగా కృషి చేస్తారని వారిపై దుర్భాషలాడుతూ మాట్లాడడం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి మంచిది కాదని వెంటనే వారి మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు సుంకిని గ్రామ సర్పంచ్ మాధవరావు కోటగిరి సర్పంచ్ పత్తి లక్ష్మణ్, ఉదయ్, జానకిరామ్, అనిల్ కులకర్ణి పాల్గొన్నారు.

గుడిసెలు వేయించి పక్కా ఇండ్లకోసం పోరాడుతాం

- కోరుట్ల వామపక్ష ప్రజాసంఘాల నాయకులు
- నెహ్రూ నగర్‌లో భూ పోరాట కేంద్రం సందర్శన

నవతెలంగాణ-కంఠేశ్వర్



వివరాలు తెలుసుకుంటున్న కొరుట్ల నాయకులు

కోరుట్ల వామపక్ష ప్రజా సంఘాల వారు నిజామాబాద్ లోని నెహ్రు నగర్ వాసులు వేసుకున్న గుడిసెలను, జానకంపేటలో పేదలేసుకున్న గుడిసెలను సందర్శించారు. సందర్శించిన వారిలో జగిత్యాల జిల్లా ఇన్చార్జి లెల్లెల్ల బాలకృష్ణ, తిరుపతి నాయక్, రమేష్, నిరుపేదలు పదిమంది వచ్చారు. ఈ బృందాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు దగ్గరుండి గుడిసెలు వేసుకున్న తీరును వివరించారు. ఈ అనుభవాలతో వాళ్లు కోరుట్లలో ఇళ్ల స్థలాలు వేసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు 15, 16 సెంటర్లలో వేసి 8 కేంద్రాలలో ఇండ్లు సాధించుకున్నారు. ఇంకా నాలుగైదు సెంటర్లు కొనసాగుతున్నాయి. ప్రజా పోరాటానికి ఇది నిదర్శనంగా నిలుస్తాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నెహ్రూ నగర్ గుడిసె వాసులకు, జానకంపేట్ వారికి ఇళ్ల స్థలాలకు 58 జీవో ప్రకారం పట్టాలివ్వాలని, ఇల్లు కట్టుకోవ డానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ అనుభవంతో జగిత్యాల జిల్లా కోరుట్లలో కూడా ప్రభుత్వ భూమిలో నిరుపేదలైన కుటుంబాలు వేలాది మందితో గుడిసెలు వేయించి పక్కా ఇల్లు వచ్చేంతవరకు పోరాడుతామని బాలకృష్ణ చెప్పారు.

రాకేష్ రెడ్డి సేవలు అభినందనీయం

- ఘనంగా పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్



కేక్ కట్‌చేస్తున్న రాకేష్‌రెడ్డి ఫౌండేషన్‌వారు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన రాకేష్ రెడ్డి సేవలు అభినందనీయమని రాష్ట్ర ఉత్తమ రైతు, మాజీ సర్పంచ్ గడ్డం రాజన్న, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ డిసి నర్సయ్య అన్నారు. మండలంలోని అంకాపూర్ గ్రామంలో నైన్‌స్టార్ హెల్త్ కేర్ జీజీ చారిటబుల్ హాస్పిటల్ పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ స్వయంకృషికి మారుపేరుగా నిలిచి నేటి యువతకు ప్రేరణ రాకేష్ రెడ్డి అని అన్నారు.

జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాలసదన్, పట్టణ ప్రభుత్వ ఆస్పత్రి, చెవిటి మూగ పాఠశాల, అంకాపూర్ భార్గవి విద్యానికేతన్, తపస్వి ఆర్గనైజేషన్‌లో దుస్తులు, పండ్లు, పోషకాహార పదార్థాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వారి కుమార్తె సుచరిత రెడ్డి కుటుంబ సభ్యులు గడ్డం లింగారెడ్డి, కృష్ణకుమార్, డీసీ. సురేష్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చెన్న రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వర్ని

మండలంలోని హుమ్నాపూర్ గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు సోమవారం నాలుగో విడత బిల్లులు 37 లక్షల 60,618 రూపాయలను నగదు రూపంలో పంపిణీ చేయడం జరిగిందని ఏఎంసీ వైస్ చైర్మన్ గోపాల్ తెలిపారు. ఇప్పటివరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చివరి బిల్లులు పూర్తి అయినట్లు ఆయన చెప్పారు. మిగిలిన వారికి త్వరలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి నిధులను మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కళలగిరి, హుమ్నాపూర్ పీఏసీఎస్ అధ్యక్షుడు కనకా రెడ్డి, సర్పంచి లక్ష్మయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు శంకర్, గ్రామ నాయకులు పిట్ల సాయికుమార్, వంకాయల లక్ష్మయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

ఎస్ఐ రాము

నవతెలంగాణ-ఆర్మూర్



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్ఐ

క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాము అన్నారు. సోమవారం సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో గుజరాతి గంగారం స్మారకార్థం జరిగిన జిల్లా మినీజూనియర్ (అండర్- 12) సాఫ్ట్ బాల్ బాల బాలికల టోర్నమెంటు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులు ప్రదానం చేశారు. చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గెలుపొందిన జట్లు అదే స్ఫూర్తితో రాణించాలని ఓటమి చెందిన జట్లు నిరుత్సాహపడకుండా విజయం సాధించడానికి కృషి చేయాలని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఆరోగ్యం కోసం ఆటలు ఆడాలన్నారు. మే నెలలో జరిగే జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ఎక్కువ మొత్తంలో ప్రాతినిధ్యం వహించేలా కృషి చేయాలన్నారు. టోర్నమెంటు స్పాన్సర్ సాఫ్ట్ బాల్ సీనియర్ క్రీడాకారిని గుజరాతి సౌమ్య మాట్లాడుతూ.. 15 సంవత్సరాల క్రితం గోవాలో జరిగిన స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొన్నానని తెలిపారు. గుజరాతి గంగారాం టోర్నమెంట్ నిర్వహిస్తూ జిల్లా క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహన్ని ఇస్తానన్నారు. ఈ టోర్నమెంట్‌ను నిర్వహించిన సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ నరేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దుర్గారెడ్డి, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి మర్కంటి సుజాత, మల్టీ బ్రాండ్ షోరూం అధినేత గుజరాతి ఆకాష్, స్కూల్ ఇంచార్జ్ సురేష్, జిల్లా బేస్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె నరేంద్ర చారి, పేరెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సాయన్న, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు విట్టల్, రాజేందర్, సురేష్, అనిల్, ప్రవీణ్, వినోద్, పవన్, స్వప్న, భాగ్య, వీణ, జోష్ణ ,మానస, సంతోష్, ధర్మపురి సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్‌లు నరేష్, మౌనిక పాల్గొన్నారు.

బాలికల విభాగంలో ప్రథమ బహుమతి: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ధర్మారం, ద్వితీయ బహుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల-సుద్దపల్లి, తృతీయ బహుమతి సాంఘిక సంక్షేమ పాఠశాల -ఆర్మూర్ గెలుపొందారు.

బాలుర విభాగంలో ప్రథమ బహుమతి సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల-ఆర్మూర్, ద్వితీయ బహుమతి సాంఘిక సంక్షేమ పాఠశాల-బోధన్, తృతీయ బహుమతి సాంఘిక సంక్షేమ పాఠశాల -వేల్పూర్ గెలుపొందారు.

కల్యాణలక్ష్మి పేదింటి బిడ్డలకు ఆసరా



నవతెలంగాణ-జుక్కల్

కళ్యాణ లక్ష్మీ నిరుపేదలకు వరం లాంటిదని లాడేగాం గ్రామ సర్పంచ్ అశ్వీని రాజశేఖర్ పటేల్ అన్నారు. సోమవారం మండల స్థాయి ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామానికి చెందిన పలువురికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ పెరిగిన పెండ్లి ఖర్చులతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి కుటుంబీకులు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని, వారికి అండగా నిలబడేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు రాజశేఖర్ పటేల్, హన్మండ్లు, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆకస్మిక పర్యటన



నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని సజ్జనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను మండల నోడల్ ఆఫీసర్ సాయన్న సోమవారం ఆకస్మికంగా సందర్శించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ తెలిపారు. ఈ సందర్భంలో తరగతి గది పరిశీలనలో భాగంగా గణితం, పరిసరాల విజ్ఞానం, ఆంగ్లం, తెలుగు బోధనాభ్యసన విధానాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మంచి బోధనాభ్యసన సామాగ్రిని ఉపయోగిస్తూ, విద్యార్థులను బోధనాభ్యసనలో భాగం చేయడాన్ని హర్షించారు. చివరిగా సమీక్ష సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామోదర్, ఉపాధ్యాయులు పద్మ, బన్సీ, కవిత, సంగమేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో సిసి రోడ్డు పనులను ఎంపిపి గైని అనుసూయ సోమవారం ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సి సి రోడ్లు మురికి కాల్వలు ఏర్పాటు చేశారని అన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

ఈ గ్రామంలో జాతీయ ఉపాధి హామీలో 5 లక్షలతో సిసి రోడ్డు పనులు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కమిలి నర్సింలు, సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్‌యస్ నాయకులు బోలిపెల్లి మహేందర్ రెడ్డి. ఎంపిటిసి బీరయ్య, మండల కోఆప్షన్ మెంబర్ అల్తాఫ్, మండల రైతు కమిటీ అధ్యక్షుడు ఏలేటి భూంరెడ్డి నాయకులు గాదారి అశోక్‌రెడ్డి, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ వడ్ల రాజేందర్, పెసరు సాయిలు, పెద్ద నర్సయ్య పాల్గొన్నారు.

పంటలకు అపార నష్టం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలో రెండు రోజుల క్రితం కురిసిన భారీ వడగండ్లవర్షంతో యసంగి పంటలకు భారీగా నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ మండల అధికారి నదీమ్ ఉద్దీన్ తెలిపారు సోమవారం నాడు మండలంలోని పెద్దకొడప్ గల్, కాటేపల్లి, కాసులబాద్, తుబ్దాల్, వడ్లం, బుర్గుపల్లి గ్రామాలలో అధికారులు పంటల పొలలోకి వెళ్లి నష్టపోయిన పంటలను పరిశీలించారు.



పంటలు పరిశీలిస్తున్న అధికారులు

అరుకాలలు పండించిన పంట చేతులకు వచ్చే సరికి వర్షం వల్ల తీవ్రంగా నష్టపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పో సప్పో చేసిన డబ్బులు తిరిగి కట్టలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామంలో రైతులు సాగుజేస్తున్న 83 ఎకరాలలో మొక్క జొన్న 43 ఎకరాలలో జొన్న పంట రైతులకు నష్టం జరగిందని వ్యవసాయ శాఖ అధికారి నదీమ్ ఉద్దీన్ తెలిపారు. భారీ వర్షంతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అదుకొని నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

కురుమ యువ చైతన్య సమితి జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగంపేట్

కురుమ యువ చైతన్య సమితి జిల్లా అధ్యక్షుడిగా లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన మామిడి సంజీవ్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం కురుమ యువ చైతన్య సమితి -కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు చెట్కురి రజినీకాంత్ కురుమ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, మండల కార్యవర్గ సభ్యుల సమక్షంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా మామిడి సంజీవ్ కురుమ, జిల్లా గౌరవ అధ్యక్షులు కురుమ సాయిబాబా, ప్రధాన కార్యదర్శి చిన్న ర్యావ శ్రీకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెద్దోళ్ల మహేష్, అంబళ్ళ సాయి నిఖిల్, జిల్లా ఉపాధ్యక్షులు కురుమ గణేష్, ఎర్రోళ్ల స్వామి, పుల్ల గంగాధర్,జిల్లా కోశాధికారి కోడూరిదావిడ్, మర్కంటి మల్లయ్య జిల్లా ప్రచార కార్యదర్శి వెంకాయల రవి తదితరులు ఎన్నికైయ్యారు.



ఎన్నికైన కమిటీ

కేంద్ర, రాష్ట్ర కార్మిక విధానాలను ఎండగడుదాం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదామని సివిల్ సప్లై హమాలీ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి ఎస్ బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి కేంద్రంలో గోదాం వద్ద జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడారు. సివిల్ సప్లై హమాలీలపై చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. కేవలం బియ్యంతో పేద ప్రజలకు పేద ప్రజలుగా మారుస్తున్నారని పక్క రాష్ట్రమైనటువంటి కేరళ పాండిచ్చేరి తమిళనాడు రాష్ట్రాల్లో 26 రకాల సరుకులు ప్రజా పంపిణీ ద్వారా అందిస్తున్నారని కానీ ఇక్కడ కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారని అన్నారు.




మాట్లాడుతున్న బాలరాజు

అదేవిధంగా హమాలీలకు కనీస సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని జిల్లాలో ఏడు గోదాములు కిరాయిలు కొనసాగుతున్నాయని కనీసం ఎండాకాలం చలికాలం వర్షాకాలం కార్మికులకు కనీస సౌకర్యాలు లేవని మహిళా స్వీపర్‌లకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని 50 సంవత్సరాల నుండి హమాలీలకు పింఛన్ ఇవ్వాలని మహిళా స్లీపర్సులకు కనీస వేతనాలు ఇవ్వాలని సొంత గోదావరి నిర్మించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్, సివిల్ సప్లై జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్, జి రాజు, కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ బాధ్యులు వై ఓమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు, ఏఐటీయూసీ దుబాస్ రాములు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏఎస్పీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను అడిషనల్ ఎస్పీ అన్యోన్య సోమవారం తనిఖీ చేశారు. నేరాలు నియంత్రణలో నేరాల నియంత్రణలో ఎప్పటి కప్పుడు పర్యవేక్షించి కేసులు నమోదు చేయాలని అధికారులతో స్నేహపూర్వకంగా ఉండాలని వాహనాల తనిఖీలు నిర్వహించాలని అన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఆయనతో పాటు ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు ఎస్ఐ గణేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఏఎస్పీతో పోలీస్ సిబ్బంది

బీజేపీ ప్రభుత్వ విధానాలు దేశానికి నష్టదాయకం

- ప్రపంచ ఆహార సంక్షోభాన్ని క్యాష్ చేసుకునేందుకు వ్యవసాయ రంగంపై అంబానీ, అందానీల కన్ను
- దీంట్లో భాగంగానే ఆహార భద్రతకు రూ.90 వేల కోట్ల కోత
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

మోడీ సర్కారు కార్పొరేట్ అనుకూల విధానాలు దేశ భవిష్యత్‌కే నష్టదాయకమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. ఐక్యపోరాటాలతో వాటిని తిప్పికొట్టాల్సిన బాధ్యత నిజమైన దేశభక్తులపై ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5 తేదీన ఢిల్లీలో తలపెట్టిన మజ్దూర్, కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ గళాలను మోడీ సర్కారుపై ఎక్కుపెట్టాలని కోరారు. కామారెడ్డి పట్టణంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు పిడుగు నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం పేరుతో ఉన్మాద చర్యలను ప్రోత్సహిస్తూ బీజేపీ రాజకీయ లబ్ది పొందుతున్నదనీ, వాటికి ప్రయోగశాలలుగా కర్నాటక, తెలంగాణను మార్చాలని చూస్తున్నదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ను చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల పట్ల మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో ఆహారభద్రతకు 90 వేల కోట్ల రూపాయల కోత పెట్టిన తీరును వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న ఆహార కొరతను ఆసరాగా తీసుకుని లక్షల కోట్ల రూపాయల లాభాలను గడించాలనే ఉద్దేశంతోనే అంబానీ, అదానీ కన్ను వ్యవసాయ రంగంపై పడిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం దేశ సంపదను ఈస్టిండియా కంపెనీ దోచుకెళ్తే... ఇప్పుడు నార్తిండియా కంపెనీలు దేశ సంపదను కొల్లగొడుతున్నాయని విమర్శించారు. అంబానీ, అదానీలకు అనుకూలంగానే కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయక చట్టాలను తేవాలని చూసిందన్నారు. రైతులు ఐక్యంగా వాటిని తిప్పికొట్టారని కొనియాడారు. అదానీ కార్పొరేట్ కంపెనీల డొల్లతనంపై సెబీ, ఆర్‌బీఐ సంస్థలు ఎందుకు విచారణ చేపట్టడం లేదని ప్రశ్నించారు. దేశ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపైనా ఉందని చెప్పారు.



మాట్లాడుతున్న మూడ్ శోభన్

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ధరావత్ మోతీ రామ్ నాయక్ మాట్లాడుతూ.. మోడీ సర్కారు విధానాల వల్ల దేశ సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిప్రదేశాల్లో యూనియన్లు పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేసే పనిలో మోడీ సర్కారు ఉందని విమర్శించారు. అప్రెంటిస్, ట్రైంబాండ్ పేరుతో పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా కార్పొరేట్లకు లబ్ది చేకూర్చే పనిలో బీజేపీ ఉందన్నారు. నిత్యావసరాలు, ఇతర ధరల పెరుగుదలతో కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలనే డిమాండ్ వస్తుంటే.. మోడీ సర్కారు మాత్రం రోజుకు రూ.178 వేతనం అయితే చాలు అని చెప్పటం దుర్మార్గమని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనం చేసే కుట్ర జరుగుతున్నదన్నారు. పెట్టుబడికి వ్యతిరేకంగా పోరాటాలు చేయకుండా కులం, మతం పేరుతో ప్రజలను చీల్చే దుర్మార్గపు కుట్రకు ఆర్ఎస్ఎస్ పూనుకున్నదనీ, దీన్ని పసిగట్టి ప్రజలు ఐక్యమై తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాయిలు, సావిత్రి, రాజయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డివి పచ్చి అబద్ధాలు

- జుటా ఛార్జిషీట్ : మున్సిపల్ ఛైర్మన్ సత్యనారాయణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని, ఎమ్మెల్యేపై జుటా ఛార్జిషీట్ విడుదల చేశారని మున్సిపల్ ఛైర్మన్ సత్యనారాయణ ఆరోపించారు. ఎల్లారెడ్డిలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే మార్కెట్ యార్డ్‌కు కమీషన్ రూ.3 కోట్ల కమీషన్ తీసుకున్నాడని శ్వేత పత్రంలో పేర్కొనడం పచ్చి అబద్ధం అని, ఇటీవలే నూతన ప్రమాణ స్వీకారం చేసిన ఈఎంసి ఛైర్మన్, మొదటి పాలక వర్గ సమావేశంలో పలు అభివృద్ధికి సంబంధించి 50 టన్నుల వెయింగ్ బ్రిడ్జి, ప్రహరీ గోడ నిర్మాణం, మరికొన్ని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం తీర్మానాలు చేశారే తప్పా ఎక్కడ నిధులు మంజూరు కాలేదని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం ఎల్లారెడ్డి, నాగిరెడ్డి పేట్ జడ్పీటిసి లు ఉషా గౌడ్, మనోహర్ రెడ్డి లు 15 కోట్లు స్వాహా చేశారని శ్వేత పత్రంలో మరో అబద్ధాన్ని పేర్కొన్నారని , అసలు ట్యాంక్ బండ్ నిర్మాణంలో 5 కోట్ల 40 లక్షల మంజూరు కాగా 2 కోట్ల 3 లక్షల రూపాయల పనులు జరిగాయన్నారు. కేకేవై రహదారి విస్తరణ పనులు విషయంలో కమిషన్ ఆశిస్తున్నది ఎమ్మెల్యే అని ఆరోపించడం పచ్చి అబద్ధం అని, ఒక ఎంపి గా ఉన్న రేవంతుకు కేకెవై రహదారి విస్తరణ పనులకు సంబంధించి ఎలాంటి నిధులు, పనులకు సంబంధించిన జీవోలు రాలేదని తెలియక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎల్లారెడ్డి నియోజక వర్గం అభివృద్ధి జరుగుతున్నది లేనిది అంత ప్రజలు గమనిస్తున్నారని, ఎల్లారెడ్డి పెద్ద చెరువుకు ఇరువైపులా లోలేవెల్ వంతెనలు దాదాపుగా 10 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణాలు పూర్తి అయ్యాయని అన్నారు. తాము అభివృద్ధి చేసి చూపుతున్నాయని, గొప్పలు చెప్పుకోవడం లేదని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎల్లారెడ్డి ఎఎంసి ఛైర్మన్ కాశీ నారాయణ, జడ్పీటిసి ఉషా గౌడ్, కౌన్సిలర్ ఎరుకల సాయిలు, బీఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆది మూలం సతీష్, సర్పంచులు గుడిపల్లి అశోక్ రెడ్డి, మామిడి దామోదర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రావణ్ కుమార్, బాలయ్య, గణేష్ నాయక్, బోయిని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రూసేగావ్‌లో అన్నదానం

నవతెలంగాణ-మద్నూర్

మండలం లోని రూసేగావ్ గ్రామంలో ఏడు రోజులుగా కొనసాగుతున్న హరినామ సప్తలో భాగంగా సోమవారం సర్పంచ్ గోవింద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. హరినామ సప్త ప్రతి ఒక్కరికీ భక్తి మార్గాన్ని చూపిస్తుందని ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకుంటే జీవితంలో సుఖసంతోశాలతో పాటు కుటుంబంలో శాంతి కలుగుతుందని పేర్కొన్నారు. సప్త కార్యక్రమం మంగళవారంతో ముగుస్తుందని సర్పంచ్ తెలిపారు. సప్త ముగింపు రోజున గ్రామ పెద్దలు గ్రామ ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి ముందుకు వచ్చినట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాములు గ్రామ పెద్దలు భజన మండలి భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



అన్నదానంలో సర్పంచ్

పేరుపేరునా ధన్యవాదాలు

నవతెలంగాణ-గాంధారి

రేవంత్ రెడ్డి పాదయాత్ర, నిరుద్యోగ దీక్షలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేసిన ప్రజలకు, నిరుద్యోగ యువ కులకు, కార్యకర్తలకు, నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతు న్నట్టు ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి చెప్పారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారులకు రాగానే సంవత్సరంలోపు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆయన అన్నారు. మండలంలో కురిసిన వడగళ్ల వర్షంలో నష్టపోయిన రైతులను అధికారులు సందర్శించి పంట నష్టాన్ని పరిగణించి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మోహన్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగెం రాజు, నాయకులు గండిపేట్ గ్రామ అధ్యక్షుడు జస్వంత్ గౌడ్, లైన్ రమేష్, మదర్, వెంకట్రామిరెడ్డి, శీను, గణేష్ ,శేఖర్, సాయిలు, ప్రవీణ్ గౌడ్,మిథ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వడ్డెపల్లి సుభాశ్‌రెడ్డి

హోరాహోరీగా సంతల వేలం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలో గొర్రెల, మేకల సంత వేలం పాట హోరాహోరీగా సాగింది. సోమవారం మండల కేంద్రంలో జీపీ కార్యాలయంలో సర్పంచ్ విజయ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన తై బజార్ , పశువుల విక్రయ దాఖల చిట్టి , గొర్రెలు మేకల వారాంతపు వేలం పాట నిర్వహించారు.

2023-24 సంవత్సరానికి గాను గొర్రెల , మేకల సంత దాఖల చిట్టి వేలం పాటకు గాను 9 మంది వేలం పాటలో పాల్గొనగా 3 లక్షల 50 వేలతో ప్రారంభమైన వేలం పాట చివరి క్షణంలో మండల కేంద్రానికి చెందిన గొల్ల సాయిలు, బాన్సువాడ డివిజన్ కేంద్రానికి చెందిన లింగన్నల మధ్య ద్వితీయ పోరులో ఉత్కంఠ భరితంగా నువ్వా నేనా అన్న చందంగా కొనసాగింది. చివరికి లింగన్న ఆరు లక్షల 66 వేలకు పాట పాడగా మండల కేంద్రానికి చెందిన గొల్ల సాయిలు ఒక వెయ్యి రూపాయలు ఎక్కువ పాట పాడి 6 లక్షల 67 వేల రూపాయలకు దక్కించుకున్నారు. గతేడాది 4 లక్షల13 వేల పాట పలికింది.

పశువుల విక్రయ చిట్టికి గాను సర్కార్ సవాల్ 6 లక్షలు కాగా ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రానికి చెందిన నారాయణ 51 వేలతో ప్రారంభించిన పాట చివరికి మండల కేంద్రానికి చెందిన గొల్ల లక్ష్మణ్, పత్తి హరీష్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఆఖరి క్షణంలో గొల్ల లక్ష్మణ్ 4 లక్షల పాట పాడగా ఆయనపై పత్తి సతీష్ 4 లక్షల ఒక వెయ్యి రూపాయలతో పశువుల సంతను దక్కించుకున్నారు. గత సంవత్సరం పశువుల సంతపై 2 లక్షల 51 వేల రూపాయలు వచ్చాయి. ముందుగా తై బజార్ వేలం పాట నిర్వహించినప్పటికీ బాన్సువాడ డివిజన్ కేంద్రానికి చెందిన రామా గౌడ్ 9 లక్షల 20 వేల రూపాయల పాట పాడిన ప్రభుత్వం నిర్ణయించిన ధర పలకకపోవడంతో తై బజార్ వేలం పాటను వాయిదా వేశారు. గతేడాది కంటే ఈ యేడు పంచాయితీకి భారీ ఆదాయము సమకూరింది. తై బజార్ , పశువుల విక్రయ దాఖలా , గొర్రెలు , మేకల సంత వేలం పాటకు గాను 16 మంది 2 లక్షల చొప్పున ధరావత్ సొమ్ము చెల్లించి పాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బ్రహ్మం, సెక్రటరీ యాదగిరి, వార్డు మెంబర్లు బొడ్ల రాజు, గాండ్ల సత్యం, నాయకులు కొరారి ప్రభాకర్, శశి, గాండ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



వేలం పాటలో మాట్లాడుతున్న సర్పంచ్

ఉత్నూర్‌లో మహాజన సభ

నవతెలంగాణ-సదాశివనగర్

మండల ంలోని ఉత్నూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం మహాజన సభ నిర్వహించారు. మహా జన సభకు ఛైర్మన్ ఖాట్మండి ప్రబాకర్ రావు అధ్యక్షత వహించారు. సీఈవో నయీం ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. మొత్తం 60 లక్షల రూపాయలు రైతులకు రుణాలు అందజేసినట్టు తెలిపారు. 1 కోటి 61 లక్షల రుణాలు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయవ్వ, ఎంపిటిసి చందర్ రావు, వైస్ ఛైర్మన్ పీర్ సింగ్, మానిటరింగ్ అధికారి నగేష్, డైరెక్టర్‌లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఆదాయ వ్యయాలను చదువుతున్న సీఈవో

కామారెడ్డికి 106 పల్లె దవఖానాలు

- ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కామారెడ్డి జిల్లాలో 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 106 పల్లె దావకానాలు మంజూరయ్యాయి. వాటిలో ఇప్పటివరకు 62 పల్లె ఆస్పత్రులకు రంగులు వేసే పనులను అధికారులు పూర్తి చేయించారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమవారం అధికారులతో పల్లె ఆస్పత్రులపై జూమ్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. 37 ప్రభుత్వ , 25 ప్రైవేట్ భవనాలకు రంగులు వేశారని చెప్పారు. ఇంకా 14 ప్రభుత్వ భవనాలు, 30 ప్రైవేట్ భవనాలకు రంగులు వేయాలని అధికారులకు సూచించారు. జూమ్ సమావేశంలో జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్, ప్రోగ్రాం అధికారులు శోభారాణి, చంద్రశేఖర్, శిరీష, పద్మజ, చలపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్



ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలి

ప్రజలందరూ తమ ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 5-15 ఏళ్ల వయసున్న పిల్లలకు ఆధార్ కేంద్రంలో ఎలాంటి చార్జీలు ఉండవని సూచించారు. జిల్లాలోని మీసేవ, ఆధార్ కేంద్రాలను తనిఖీలు చేయాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివద్ధి పథకాలు పౌర సేవలను పొందాలనుకునేవారు ఆధార్ నవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. 2016 కంటే ముందు ఈ గుర్తింపు కార్డు పొందిన వారంతా యు.ఐ.డి.ఏ.ఐ. ఆదేశాల ప్రకారం సంబంధిత పత్రాలతో మీసేవ కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఈ నవీకరణ ప్రక్రియ కు సంబంధించిన తగిన చర్యలు తీసుకోవాలని మీసేవ ఈ- డిస్టిక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు. వివిధ ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్ ,సిమ్ కార్డు తీసుకునేందుకు , రేషన్ కార్డు పొందడం వంటి పలు సేవలు సులభంగా పొందాలంటే ఈ ప్రక్రియ వేగంగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఓటరు గుర్తింపు కార్డు వివరాలను కూడా ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎల్డీఎం చిందం రమేష్, యు ఐ డి ఏ ఐ అసిస్టెంట్ మేనేజర్ డి. వినయ్, ఈ డిస్టిక్ మేనేజర్ ఏ. ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మనసిక స్థితి సరిగ్గా లేక ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బూరుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై కోనారెడ్డి వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కాంబ్లే జయరాం(55) 17వ తేదీన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు యత్నించగా.. కుటుంబీకులు హుటాహుటిన బాన్సువాడ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. రెండు రోజులుగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం రాత్రిమృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతుడి కొడుకు కాంబ్లే విఠల్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.



చేపల పెంపకంపై శిక్షణ

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో చేపలపెంపకంపై శిక్షణ కొనసాగుతుంది. శిక్షణ కార్యక్రములో భాగంగా సోమవారం రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సదాశివనగర్ మండల ఏపీఎం రాజారెడ్డి, లింగంపేట్ ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐకేపీ కార్యాలయంలో బస్‌పాసులు జారీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలోని ఐకేపీ మండల కార్యాలయంలో మంగళవారం సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు స్థానికంగానే బస్సు పాసులు జారీ చేస్తారని ఏపీఎం కుంట గంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు ఆర్మూర్ డిపోకు వెళ్లే అవసరం లేకుండానే ఆర్టీసీ అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. అనంతరం బస్సు పాసులను అందజేస్తారని వెల్లడించారు. కమ్మర్‌పల్లి మండలం తోపాటు పరిసర మండలాల గ్రామాల నుండి దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఐకేపీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు

పాదయాత్రలో పాల్గొన్న జడ్పీటీసీ



నవతెలంగాణ-వర్ని

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా సోమవారం బాన్సువాడ నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగించారు. ఈ పాదయాత్రలో చందూర్ జడ్పిటిసి అంబర్ సింగ్ పాల్గొని రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పిసిసి జిల్లా కార్యదర్శి సురేష్ బాబా, మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు ఎల్లమంచిలి శ్రీనివాసరావు, టీపీసీసీ డెలిగేట్ రాజిరెడ్డి, గంగాప్రసాద్ , చందూర్ మండల అధ్యక్షులు పోతురాజు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేశారని తెలిపారు.

ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలి

- పీఏసీఎస్ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం
- ఇందల్‌వాయి, బినోలలో సహకార సొసైటీ మహాజన సభలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి/నవీపేట్

రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగానే లక్ష రూపాయలలోపు రుణమాఫీని వెంటనే ఏకకాలంలో చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వమే ఈసారి వరిధాన్యం కొనుగోలు చేసే విధంగా చూడాలని మహాజన సభలో ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఇందల్‌వాయి మండలంలోని ఇందల్ వాయి సహకార సొసైటీలో చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన మహాజన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సహకార సొసైటీలో అవినీతి లేకుండా పారదర్శకంగా సొసైటీని జిల్లాలో మొదటి స్థానంలో వచ్చే విధంగా పాలకవర్గం కృషి చేస్తుందన్నారు ఇప్పటికే సొసైటీ ఆధ్వర్యంలో బంగారంపై, వాహనాలు, వ్యవసాయ పంట రుణాలను అందజేస్తున్నట్టు తెలిపారు. పాత బకాయిలు 100శాతం రికవరీ చేస్తే జిల్లాలోనే నెంబర్ వన్ సొసైటీగా వస్తుందన్నారు. రుణాలు చెల్లించే విధంగా చూడాలన్నారు. ఈసారి వచ్చే యూరియా బీస్ బీస్ రబ్బర్ లాగా తర్మకోల్ లాగ ఉన్నాయని, దీనిని వెంటనే బాధ్యులకు వివరించి చర్యలు చేపట్టే విధంగా చూడాలని రైతులు కోరారు. అనంతరం సీఈవో ఉప్పలవాయి రతన్ మాట్లాడుతూ... ప్రతి ఆరు నెలల కాలంలో వచ్చిన లాభాలు, ఖర్చుల వివరాలను మహాజనసభ దృష్టికి తీసుకుని వచ్చి ఆమోదం పొందారు. వచ్చే నెలనుండి వరి ధాన్యం కొనుగోలు చేపడతామని రైతులందరూ ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి సూచించారు. సహకార సొసైటీద్వారా ద్విచక్ర వాహనాలకు అందజేసిన రుణాలతో కొనుగోలు చేసిన వాహనాలను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారుతి, డైరెక్టర్లు మల్లారెడ్డి, రాంరెడ్డి, తాళ్ల రాజు, నామాల గంగాధర్, గంగారెడ్డి, అరటి బాలయ్య, లోకని గంగారాం, మాజీ సర్పంచులు వాచర్ మల్లయ్య, దశరథ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లి : ఇందల్‌వాయి సహకరా సొసైటీలో..



నవీపేట్ : మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్

నవీపేట్: మండలంలోని బినోల ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ మగ్గరి హన్మాన్లు అధ్యక్షతన 59వ మహాజన సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సర ఏప్రిల్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు జరిగిన ఆర్థిక లావాదేవీలను సీఈవో రమేష్ సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సంఘ సభ్యులు అడిగిన సమస్యలను నివృత్తి చేశారు. సభ్యులందరికీ రుణాలపై పదిశాతం వాటా ఉండేలా ఏకకాలంలో రుణమాఫీ చేయాలి తీర్మానించారు. అలాగే మోకన్ పల్లి సహకార సంఘాన్ని విడదీసి ఏర్పాటు చేయాలని తుంగిని, సిరన్ పల్లి తదితర గ్రామాలలో గిడ్డంగులు నిర్మించాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఖజా ఆశ మొద్దీన్ డైరెక్టర్లు విజయ్ కుమార్, అంజా గౌడ్, ప్రదీప్ రావు, బాలచందర్ గౌడ్, గంగాధర్ మరియు రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో చిన్నారుల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలోగల అంగన్వాడి కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారుల జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు. కేక్‌కట్‌చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఆర్ . హేమమాలిని, ఆయా పాల్గొన్నారు.

పాఠశాలలు గుర్తింపు తీసుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ దుర్గాప్రసాద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రభుత్వ గుర్తింపులేని, గుర్తింపు పూర్తి అయిన పాఠశాలలు తక్షణమే గుర్తింపు తీసుకోవాల్సిందిగా సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. దుర్గాప్రసాద్ తెలిపారు. లేకుంటే తగు చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని గుర్తింపు లేని కోచింగ్ సెంటర్లు కూడా తక్షణమే ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని తెలిపారు. లేకుంటే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. అనుమతి లేని కోచింగ్ సెంటర్లలో అడ్మిషన్ చేసుకోవద్దని ఒకవేళ తీసుకుంటే పూర్తి బాధ్యత తల్లిదండ్రులదని తెలిపారు.

టీయూ ఆస్పత్రిలో ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన ల్యాబ్‌ను సోమవారం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ డాక్టర్ డి. రవీందర్ బయోకెమికల్ అనాలైజర్, ఎలక్ట్రోలైట్ అనలైజర్, సెల్ కౌంటర్ మిషన్, సెంట్రిఫ్యూజ్, బ్లడ్ మిక్సర్ పరీక్షలు చేసే అధునాతన యంత్రాలను వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదట వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ హెల్త్ సెంటర్లో రక్త పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థులకు వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, హెల్త్ సెంటర్ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వీసీ వెంట రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ విద్యావర్ధిని, వైద్యురాలు డాక్టర్ అనూష , యూనివర్సిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మిషన్ అంత్యోదయ గ్రామసభ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సక్కరం అశోక్ అధ్యక్షతన సోమవారం మిషన్ అంత్యోదయ గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో ఉన్న అన్ని శాఖల పై సమావేశంలో సమీక్షించారు. ఆయా శాఖల అభివృద్ధి పనులపై సమీక్షించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏఎన్ఎం అరుణ, వార్డు సభ్యులు నీలిమ, శారదా, విజయ, శ్యాం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైకాని మహేష్, నాయకులు సక్కారం నారాయణ, నేల్ల రమేష్, పి.రాజు, ఎస్. శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మోర్తాడ్



పరామర్శిస్తున్న సునీల్‌రెడ్డి

మండల కేంద్రానికి చెందిన హకీమ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి పరామర్శించారు. అఖిల్ ఆరోగ్య విషయాలను తెలుసుకొని, బాధిత కుటుంబాలను పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి పిల్లల చదువుకు ఆర్థిక సాయం అందిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సునీల్ యువసేన నాయకులు పాల్గొన్నారు

విదేశాల్లో విద్యపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామంలోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో, అబ్రాడ్ హెచ్ క్యూ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మూడవ, నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు విదేశాలలో విద్య గురించి అవగాహన కల్పించారు. అబ్రాడ్ హెచ్ క్యూ ప్రతినిధి శ్రీధర్ నందిపేట్ మాట్లాడుతూ.. విదేశాలలో విద్యను అభ్యసించడానికి తగు సూచనలు మార్గాలను సూచిస్తూ ఎలాంటి పద్ధతులను అవలంభించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్కే పాండే, వైస్ ప్రిన్సిపల్ నరేందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

16 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 16 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ సోమవారం తెలిపారు. వారితోఉన్నవారికి కలిపి 31 మందికి సోమవారం నగరంలోని జిల్లా టీటీఐ కౌన్సిలింగ్ సెంటర్లో కౌన్సెలింగ్ నిర్వహించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- కరపత్రాలను ఆవిష్కరించిన సీపీ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీ, తదితరులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అప్పుడే తమ భవిష్యత్తు బాగుంటుందని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణ ఆరోగ్య శిబిరం అవగాహన సదస్సులో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ నాగరాజు తెలిపారు. సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలోబర్కత్‌పురలోగల రోటరీ కార్యాలయంలో నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కెఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా, రోటరీ నిజామాబాద్ మాజీ సభ్యులు డాక్టర్ కవితా రెడ్డి అతిథిగా హాజీరయ్యారు. డైలీ క్లినిక్ ద్వారా మత్తు పదార్థాల నివారణ ఆరోగ్య శిబిరం అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు క్లబ్ అధ్యక్షులు ఇంజనీర్ సతీష్ షాహ తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాల సిపి ఆవిష్కరించారని క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుల విశాల్ తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. యువకులు, చిన్నవయసువారు మత్తు పదార్థాలకు బానిసయ్యారని అన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని తెలిపారు. డైలీ క్లినిక్‌లో ప్రతి సోమవారం మానసిక రుగ్మత శిబిరం, మంగళవారం గైనకాలజిస్ట్, బుధవారం ఈఎన్టీ, గురువారం ఆర్థో, శుక్రవారం జనరల్ ఫిజీషియన్, శనివారం దంత వైద్యం, ఆదివారం కంటి చికిత్స నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. బాధితులు సెల్ నెంబర్ 9246990055, 9908120261 నెంబర్లకు సంప్రదించి రిజిస్ట్రేషన్లు చేసుకొని హాజరు కావాలని తెలిపారు. ఈ సమయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి డాక్టర్ హరిష్ స్వామి, ప్రసన్న కుమారి, విజయరావు, వి శ్రీనివాసరావు, డాక్టర్ నవీన్ మాలు, దర్శన్ సింగ్ సోకి, జుగల్ సోనీ తదితర సభ్యులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్



పరామర్శిస్తున్న భూపతిరెడ్డి

నవతెలంగాణ-సిరికొండ

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇంచార్జి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రావుట్ల, ముషీర్ నగర్ గ్రామాలలో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. రావుట్ల గ్రామంలోని రిక్క శామ్యూల్ తండ్రి మరణించిడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయనను ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మర్చిపోదని, వారికి అన్ని సహాయసహకారాలు అందజేస్తుందని తెలిపారు. ఈయన వెంట డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి,మండల అధ్యక్షులు బకారం రవి, యూత్ అధ్యక్షుడు భూషణ్ రెడ్డి, ఎర్రన్న, రమేష్, చందర్, బాలరాజ్ నాయక్ తదితరులు ఉన్నారు.

జనచైతన్య యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-నవీపేట్/వర్ని

సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర పోస్టర్లను మండలనాయకులు సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నాయక్‌వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్రను నిజామాబాద్ జిల్లాకేంద్రంలో ఈనెల 24న పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ విజయ రాఘవన్ ప్రారంభిస్తారని తెలిపారు. 10గంటలకు పాత కలెక్టరేట్ కార్యాలయం వద్ద బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభకు ప్రజాస్వామిక, లౌకిక వాదులతో పాటు మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవేందర్ సింగ్, రాజశేఖర్, మంత గంగాధర్, కిషన్, సురేష్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.



వర్నిలో...

వర్ని: ఈనెల 24న సీపీఐ(ఎం) పార్టీ తలపెట్టిన జన చైతన్య బస్సు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను పార్టీ వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ కార్యకర్తలతో కలిసి సోమవారం వర్ని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ మతతత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా యాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. ప్రజాస్వామిక, లౌకిక, అభ్యుదయవాదులు, మేధావులు, పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ ఖాన్, నాగనాథ్ గాయత్రి, లక్ష్మి, సాయిబాబు, సావిత్రి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



నవీపేట్: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ
- టీఎస్పీఎస్సీ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నిరసన దీక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్/బోధన్/ఆర్మూర్

మంత్రి కేటీఆర్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం నిజామాబాద్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో అర్బన్ శాఖ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో బాధ్యులపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కోరారు. సీట్ విచారణ పేరుమీద నయీం కేసు పక్కదారి పట్టించినట్టే లీకేజీని కూడా సిట్ ద్వారా పక్కదారి పట్టించాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. లిక్కర్ కేసు మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగుల మీద లేదన్నారు. నిరుద్యోగులంతా పోరాటాలు చేస్తుంటే మంత్రులంతా ఢిల్లీలో ఏం చేస్తున్నారని అన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. ఇప్పటికైనా కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చి నిరుద్యోలకు భరోసా కల్పించాలని అన్నారు. లేకపోతే నిరుద్యోగులతో కలిసి పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు. అన్యాయం జరిగిన విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం, జిల్లా ఉపాధ్యక్షులు నాగొల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, సుక్క మధు, మెట్టు విజయ్, ఎర్రం సుధీర్, గోపిడి వినోద్, ఇప్పకాయల కిషోర్, సందగిరి రాజశేఖర్ రెడ్డి, పంచారెడ్డి శ్రీధర్, మీసేవ శ్రీనివాస్, దళిత మోర్చా అధ్యక్షులు శివప్రసాద్, మండల అధ్యక్షుడు రోషన్‌లాల్ బోర, తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్: మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

బోధన్ : టీఎస్పీఎస్సీ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ం బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ కూరెళ్ళ , సీనియర్ నాయకులు డాక్టర్ శివప్ప, అడ్లూరి శ్రీనివాస్, రామరాజు, అశోక్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు సురేష్, జడ్పీటీసీ మేక విజయ సంతోష్, ఎడపల్లి మండల అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, శ్రీకాంత్, వైస్ ఎంపీపీ యోగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందికట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పాలపు రాజు అధ్యక్షతన పట్టణ తహసిల్దార్ కార్యాలయం ముందు "మా నౌకరీలు మాగ్గావాలే" అని డిమాండ్‌తో నిరసన కార్యక్రమం నిర్వహించినారు . ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీకి కారణమైన ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు, మంత్రి కేటీఆర్‌ను పదవి నుండి భర్తరఫ్ చేసేదాకా ఉద్యమాన్ని నిర్వహిస్తామని. ఎన్నికల ముందు టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులైన యువకుల దగ్గర పరీక్ష ఫీజులు వసూలుచేసి లక్షలు దండుకున్నారు. చివరికి పేపర్ లీకేజీతో 30 లక్షల మంది నిరుద్యోగులన రోడ్డున పడేశారని తెలిపారు. కార్యక్రమంలో చెన్నూరు అసెంబ్లీ ఇంచార్జ్ పుప్పాల శివరాజ్ కుమార్, అసెంబ్లీ మహిళా నాయకురాలు ఆలూరు విజయభారతి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారంపల్లి గంగాధర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యామాద్రి భాస్కర్, బిజెపి జిల్లా కార్యదర్శి సురేందర్, బిజెపి సీనియర్ నాయకులు ద్యాగ ఉదయ్, గంగోని సంతోష్, పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్, మండల అధ్యక్షులు రోహిత్ రెడ్డి, మాక్లూర్ మండల అధ్యక్షులు వినోద్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, తదితరులు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ బుద్దె సావిత్రి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న బాధితులను ఆదుకోవ డానికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ శరత్, సిద్దాపూర్ సర్పంచ్ అశోక్ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్, భవాని పేట్ లక్ష్మణ్, రాజు నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చెక్కుల అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో ముగ్గురు లబ్దిదారులకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కును సోమవారం అందజేశారు. అన్నం రాధాకు రూ.40 వేలు, చిలుకూరి బాజన్నకు రూ. 60వేలు, కుకునూరు నాగమణికి రూ. 60 వేల ఆర్థిక సహాయం చెక్కులను గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు పిప్పెర అనిల్, కమ్మర్పల్లి సింగిల్ విండో చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అవారి మురళి, నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి, అవారి గంగారెడ్డి, చిలుకూరి మారుతి, నందగిరి శ్రీధర్, ఉట్నూరి రవి గౌడ్, అన్నం హనుమండ్లు గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

హెల్మెట్లు, దోమ తెరలు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్



మండలం లోని బోర్గాం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు దోమతెరలు,, యువతకు హెల్మెట్ల ను పంపిణీ చేశారు. కెప్టెన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు మాజీ ఎంపీపీ భాస్కర్ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కెప్టెన్ కరుణాకర్ రెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పరువయ్య (న్యాయవాది), అమ్రాది శేఖర్, యువజన నాయకులు కార్తీక్, సిద్ధ సాయిలు, కరునన్న యువసేన నాయకులు అలీముద్దీన్, రాజశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాకేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.